REGD. NO. 40 A. విడిప్రతి 13 నయాపైసలు 26-4-57 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 29 ⁑ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁑ సంచిక 17

## సంజీవరెడ్డిగారి ఏకగ్రీవ ఎన్నిక అనంతరం

# బసవరాజుగారివర్గం దాదాపు నశించింది!

# జె. వి. వర్గంగూడా యిదేవిధంగా అంతమైనా ఆశ్చర్యంలేదు!!

## హైదరాబాద్ లేఖ

★ ★ ★ మా విలేకరి ★ ★ ★

తెలంగాణాలో యెన్నికల తరువాత, శ్రీ నీలం సంజీవరెడ్డి ఏకగ్రీవంగా కాంగ్రెసుపార్టీ నాయకుడుగా ఎన్నిక కావడంతో రాజకీయముగా అతిబలహీనపడిన వ్యక్తి ప్రస్తుతం ప్లానింగ్, డెవలప్‌మెంటు శాఖమంత్రి శ్రీ వల్లూరు బసవరాజుగారు. తెలంగాణా కాంగ్రెసువాదుల్లో అత్యంతపలుకుబడి, సమర్థతకల "నాయకుడు"గా ఈయన ఆంధ్రప్రదేశ్ ప్రథమ కాంగ్రెసు మంత్రివర్గంలో ప్రవేశించారు. తెలంగాణాలో "కళా వెంకట్రావు"అని పిలిపించుకున్న ఈ రాజుగారు గత ఐదు మాసాలలో ఆయనకీ—ఈయనకీ యెందులోనూ పోలిక లేదని తేలిపోయింది. శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించడంలో, రాజకీయంగా తనకు సన్నిహిత సహచరులుగా ఉన్నవారిపట్లనే ఈయన ప్రవర్తన ఎన్నికల అనంతరం ఈయనబలం క్షీణించడానికి కారణభూతమైనది. పరిస్థితి యెంతవరకు పోయిందంటే నాయకత్వపు ఎన్నిక జరగడానికి పూర్వం గోపాలరావుఎక్బోటే, జె. వి. ముత్యాలరావు, పి. వి. నరసింహారావు, మందుముల నరసింగరావు, బొమ్మకంటి సత్యనారాయణరావు, శాంతాబాయి వగైరా శాసన సభ్యులు, సంజీవరెడ్డిగారిని కలుసుకొని తాము "రాజువర్గం"వారం కామనీ, రాజుగారికి స్థానంఇస్తే తమకు ప్రాతినిధ్యం కలిగించినట్టు కాదనీ స్పష్టపరచారు. అంతేకాక, తెలంగాణాకు సంబంధించినవ్యవహారాలలో ఒక్క రాజుగారిని సంప్రదించి ఊరుకుంటే, నాయకత్వం విషయంలో తమ వైఖరిని పునరాలోచించుకోవలసి వుంటుందనికూడా వీరు తెలియజేశారు. వీరికితోడు శ్రీ ఎం. ఎస్. రాజలింగం లాంటి "స్వతంత్రులు" ఉండనే ఉన్నారు. యిప్పటి పరిస్థితులలో సంజీవరెడ్డిగారిని బలపరచటానికి తమకు అభ్యంతరము లేదుకాని, ఆపని రాజుగారి 'ద్వారా' చేయదలచుకోలేదనీ వీరు మొదటినుంచీ విశదీకరిస్తూనే ఉన్నారు. వీటన్నింటి ఫలితంగా శ్రీ సంజీవరెడ్డివర్గం బలపడింది. శ్రీ రాజువర్గం దాదాపు పూర్తిగా నశించింది. ఇక తెలంగాణాలో శ్రీ జె. వి. నర్సింగరావు వర్గంకూడా యిదే విధముగా అంతమైనా ఆశ్చర్యపడవలసిన అవసరములేదు.

*

హైదరాబాదు పారిశ్రామిక సంస్థల స్థితిగతులు విచిత్రమైనవి. ఇవి పేరుకి ప్రైవేటు సంస్థలు కాని వీటివాటాధనంలో అధిక భాగం పెట్టుబడి రూపంలోనో, ఋణాలరూపంలోనో ప్రభుత్వానికే చెందివుంటుంది. అయినా వీటి నిర్వహణ మరేదో ప్రైవేటు కంపెనీ చేస్తుంది. వీటిలో లాభాలార్జించే సంస్థలు బహు తక్కువ. లాభాలంటూ వచ్చినా, అవినీతి, నిర్వాహకుల ఎత్తుగడల కారణంగా ప్రభుత్వానికిదక్కేలాభం చాలాతక్కువ. మచ్చుకి బోధన్‌లోని నిజామ్ షుగర్ ఫ్యాక్టరీని తీసుకోండి. ఇది ఆసియాలోకల్లా పెద్దదైన పంచదార కర్మాగారం. పంచదార అమ్మకంతో రాబడికూడా చాలా హెచ్చు. అయినా చెరుకుపండించే రైతులకు బాకీలు ఎంతో కాలంనుంచి బకాయిపడి ఉన్నాయి. ఉత్పత్తి అయిన పంచదారలో లెక్కకువచ్చిన బస్తాలు ఎన్ని ఉంటాయో రానివికూడా అన్ని ఉంటాయని - కొంచెం అతిశయోక్తిగానైనా - చెప్పుకుంటారు. ఫ్యాక్టరీకి స్వంత చెరుకుపంట ఉంటుంది. రైతుకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టినా రైతుతో సమానంగా పంట ఉండదు. మరొక ఉదాహరణ:- హైదరాబాదు కెమికల్ అండ్ ఫర్టిలైజర్ కంపెనీ. అల్లావుద్దీన్ అండ్ సన్స్ అను ప్రైవేటుసంస్థ దీని నిర్వాహకులు. కాని ఇందులో నూటికి 51 వంతు వాటాలు ప్రభుత్వానివి. రసాయన ఎరువులు ఉత్పత్తి చేయడంకోసం ఈ సంస్థ పదిసంవత్సరాలక్రితం స్థాపితమైనది. కాని వీరు చేస్తున్నది ఎరువుల పంపకం మాత్రమే. రసాయన ఎరువులను కొని అందులో మరేదో పదార్థం ఒకటి కలిపి, "ఫెర్టిమిక్స్చర్" పేర, ప్రభుత్వానికి అమ్ముతారు. ప్రభుత్వం దాన్ని రైతులకు అమ్ముతుంది. ఇది తప్ప మరొక ఎరువును కొనడానికి వీలులేదని ప్రభుత్వం నిర్ణయించడంవల్ల, రైతులు హెచ్చుధరకు ఎరువు కొనుక్కోవలసి వచ్చినా, నిర్వాహకులకు లాభాలుమాత్రం నిరాటంకంగాను, ఒక ఫ్యాక్టరీని నిర్వహించవలసిన శ్రమపడకుండానే లభిస్తున్నాయి. అధికోత్పత్తికోసం ఈ పెడీ (Paddy) మిక్స్చర్ అవసరంలేదని శాస్త్రజ్ఞుల అభిప్రాయమే కాకుండా, ఆంధ్ర జిల్లాలలో అనుభవంకూడా తెలుపుతున్నది. వినా తమకువచ్చే లాభాలు పోతాయి కాబట్టి ఈ సంస్థను ఏం చేయాలో ప్రభుత్వానికి అర్థం కావడంలేదు. సిర్పూరులోని కాగితంమిల్లు, కృత్రిమ సిల్కు కర్మాగారాలు, హైదరాబాదులోని అల్విన్సుసంస్థ ఇదేస్థితిలో వుండడంవల్ల, కొంతకాలం క్రితం వాటి నిర్వహణను బిర్లా సోదరులకు రామకృష్ణరావు మంత్రివర్గం అప్పగించింది. ఇలా కోటానుకోట్ల పెట్టుబడి ఉన్నప్పటికీ, శోచనీయ స్థితిలో ఉన్న పరిశ్రమలను పునర్వ్యవస్థీకరించాలని సంజీవరెడ్డి మంత్రివర్గం చేసిన నిర్ణయం సరియైనదే. కాని ఈ ఐదు నెలలలో పరిశ్రమలకు మంత్రిగావున్న బసవరాజుగారు, ఈ విషయంలో తోడ్పడనందువల్లనే ఆయన్నుంచి ఈ శాఖను ముఖ్యమంత్రి తీసుకున్నారని ఇక్కడ భావించబడుతున్నది.

*

కార్మికసంస్థల విషయంలో బసవరాజుగారి వైఖరి మొదటినుంచి కాంగ్రెసు అధిష్టానవర్గ విధానానికి వ్యతిరేకంగా ఉంటూవచ్చింది. అసలు ఆరితేరిన కార్మిక నాయకుడు అని చెప్పబడుతున్న ఈయన, నిజంగా కార్మిక నాయకత్వం వహించింది ఒక్క సంవత్సరం మాత్రమే. కమ్యూనిస్టు కాని తెలుగు వ్యక్తికోసం ఎవరూ దొరకక, నిజాంస్టేట్ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ వారు, శ్రీ బసవరాజును 1949-లో అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఆ ఒక్క సంవత్సరంలో ఈయన కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరించి నందుననే, 1950లో వెల్లోడి మంత్రివర్గంలో మరు సంవత్సరం ఈయనకు స్థానం లభించింది. ఆ తరువాత కార్మిక మంత్రిగా ఈయన హైదరాబాదు రాష్ట్రంలో భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును బలపడకుండా చూశారు. ఇందువల్లనే ఈయన్ను మళ్లీ మంత్రిచేసే ప్రసక్తి వచ్చినప్పుడు, ఐ. ఎన్. టి. యు. సి. పట్ల ఆయన పూర్వ వైఖరిని, శ్రీ ఖండూభాయి దేశాయి, సంజీవరెడ్డిగారికి జ్ఞాపకం చేశారట. ఐ. ఎన్.టి.యు.సి. కి ఏమాత్రం హాని కలిగించనని, శ్రీ బసవరాజు హామీ ఇచ్చిన మీదటనే ఈయనకు మళ్ళీ కార్మికశాఖ ఇవ్వడం జరిగింది. మరి ఏ కారణం చేతనో ఇప్పుడు దాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు అప్పగించారు.

*

ప్రభుత్వ శాఖలను మంత్రుల మధ్య గత వారం, ముఖ్యమంత్రి చేసిన పునర్విభజన కొంతవరకు సమంజసంగా ఉన్నా, మొత్తంమీద హేతుబద్ధంగా ఉన్నట్టు కనపడడంలేదు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రతిభ అనుభవాలను, హోం శాఖలో కంటె ఆర్థికశాఖలో యెక్కువగా ఉపయోగించుకోవచ్చునవడంలో ద్వివిధాభిప్రాయాలకు తావులేదు. అట్లాగే రవాణా, భూసంస్కరణలకు శ్రీ కళా వెంకట్రావువంటి వ్యక్తి అవసరమే. ఎక్సైజు శాఖకూడా ఇప్పుడు వెంకట్రావుగారిదే. కాబట్టి తెలంగాణా గీతపనివారు న్యాయాన్ని ఇప్పుడు ఆశించవచ్చును. శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, అంతరంగిక శాఖావ్యవహారాలను ఎట్లా నిర్వహిస్తారో చూడవలసి ఉంటుంది. పోతే, ముఖ్యమంత్రి సాధారణ పరిపాలన, వాణిజ్యం, పరిశ్రమలు, హైకోర్టు, ఆరోగ్యం ఇన్నిశాఖలకు బాధ్యత వహించడం హేతుబద్ధమనిపించదు. పదమూడుమంది మంత్రులు ఉన్నా ఒకేవ్యక్తి, ఈయన యెంత సమర్థుడైనా, ఇన్నిశాఖల బాధ్యతను వహించవలసిన అవసరమేమిటో తెలియదు. యిది తాత్కాలికమే. అయితే మళ్లీమార్పులు ఒకటి రెండు నెలలలో ఉండవచ్చు.

---

# నెల్లూరు వుత్తరాల్లో

విమర్శకుడు

## లారీ ప్రమాదాలవల్ల ముగ్గురు మరణం

21 వ తేది ఉదయం నెల్లూరు ... 105 వ మైలురాయి ... 173 ...

[illegible]

## రాజాజీ వస్తున్నారు

... మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారి గారు 27 వ తేదీ నెల్లూరు వస్తున్నారు.

ఆ సాయంత్రం జరిగే ... వారితో చిన ... లిస్తారట.

## "ప్రేమసమాజము" ప్రారంభోత్సవం

'ప్రేమసమాజము' మాసపత్రిక ప్రకాశ ... 21-5-57 తేదీ సాయంత్రం ...

[illegible]

## మంత్రుల రాక

కళా వెంకట్రావుగారు

26-4-57 తేది

[illegible]

27-4-57 తేది

[illegible]

28-4-57 తేది

[illegible]

మంత్రి తిమ్మారెడ్డిగారు

26-4-57 తేది

[illegible]

27-4-57 తేది

[illegible]

గోపాలరెడ్డిగారు

[illegible]

## కోర్టు సెలవులు

[illegible]

## అప్పల అంజనేయులుగారి విరాళం

[illegible]


ఇండియా ప్రభుత్వపు

## స్కాలర్ షిప్పులు 1957-58

షెడ్యూల్డు కులములు - షెడ్యూల్డు జాతులు - మరియు యితర వెనుకబడిన తరగతులు

1957-58 సంవత్సరానికి ఇండియాప్రభుత్వంవారి స్కాలర్‌షిప్పులకొరకు, షెడ్యూల్డుకులములు, షెడ్యూల్డుజాతులు, ఇతర వెనుకబడినతరగతుల విద్యార్థుల నుండి నిర్ణీతమైన ఫారములమీద దరఖాస్తులు పంపుకోవచ్చును. మెట్రిక్యులేషనకు పైబడి విద్యగరపే ... గుర్తింపబడిన సంస్థలలో యీ స్కాలరు షిప్పులు ఇవ్వబడును.

1956-57 సంవత్సరానికి స్కాలరుషిప్పులుపొందిన అభ్యర్థులు, 1957-58 సంవత్సరానికి ... "విద్యార్థులు"కు నిర్ణీతమైన ఫారములపై దరఖాస్తు ... 

[illegible]

PA 57 0. 15



పాత్రుడుగారి బాలసంజీవని

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

[illegible]

అన్ని మందులషాపులలోను దొరకును




21 తేది నెల్లూరు సమీపంలో 105వ మైలువద్ద జరిగిన లారీప్రమాదం. పక్కన ... లారీముందు చక్రం క్రిందపడిపోయివుండడం ఈ చిత్రంలో మాడవచ్చు.

## పేడకుప్పలో శిశువు శవం

23 తేది ఉదయం 9 గంటలప్పుడు ఒక పోలీసు ... కానిస్టేబిల్ ... 

[illegible]

## రామదాసు

[illegible]

స్వర్గీయ

## తిరువత్తూరు చిన్నయ్య



[illegible]

## నెల్లూరు మునిసిపల్ గొడవలు

### చెప్పుల వేట్లాట, ధనాపహరణం? సన్మానం

[illegible]

## కమిషనర్ బదిలీ

[illegible]

# రేబాల లక్ష్మయ్య డిన్నర్లు

రామానాయుడు

## ఒకేసన్మానం

చిన్నదానికి చిన్నది ఒకటి

...

తన్ను సేయుటకుకాదల మించిన చేమా!

ఎం. వి. ... గారిదింపు ...

... విందు గాదు.

... 

నిర్వాహి చేయ, వినర రామా!

## ఉస్మానారేషా

... 

వుస్మానియాగ చేయకగుదుదు చేమా!

## అంజనప్ప

[illegible]

## మోదేగుంట

[illegible]

## గునుపాటిరెడ్డి

[illegible]

## పత్తి నరసింహులు

[illegible]

## మోపూరు

[illegible]

... ఈ విందులో ... ప్రవేశించలేకపోవడం ... ఆర్. వి. జే. మోపూరు వద్ద, మోపూరు ... రామానాయుడు.

## లక్ష్మీపురం క్లబ్బు విందు

పార్లమెంటుకు ఎన్నికైన శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారి అభినందనార్థం 20 తేదీరాత్రి లక్ష్మీపురం క్లబ్‌వారు ...

[illegible]

## శివారెడ్డి పద్యాలు

### మోదేగుంట డిన్నరు

[illegible]

## జవహరబండి వెం.చా

[illegible]

## బజారు ధరలు

| | | | |
|---|---|---|---|
| పాత ... | పు. 1.కి | రూ. | 357.0.0 |
| కొత్త | ,, | ,, | 317.0.0 |
| కొత్త | జి. ఓ. | ,, | 330.0.0 |
| పాత | ,, | ,, | 330.0.0 |
| ... | | ,, | 292.0.0 |
| కొత్త ... | | ,, | 270.0.0 |
| ... | | ,, | 300.0.0 |
| ... 160 ... | | ... | 45.0.0 |
| కొత్త ... | | ,, | 40.0.0 |
| కొత్త ... | | 1.కి | 4.8.0 |
| ... | | ,, | 5.0.0 |
| ... | | వీశ 1.కి | 2.8.0 |
| ... | | ,, | 2.2.0 |
| ... | | ,, | 2.4.0 |
| ... | | ,, | 0.11.0 |

## ప్రకటన

[illegible]




# నెల్లూరు ప్రెస్‌వర్కర్ల మహాసభ

21 తేదీ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు భవనంలో, శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన, నెల్లూరు పట్టణ ప్రెస్ వర్కర్సు యూనియన్ ప్రథమ వార్షికోత్సవం విజయవంతంగా జరిగింది. సభను రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు ప్రారంభించారు. ఉదయాన్నే [illegible] ఒకే ప్రెస్‌లో కార్మికుడుగా పనిచేస్తున్న వై. పెంచలయ్యగారిచే సంఘ కార్యాలయంవద్ద పతాకావిష్కరణోత్సవం గావింపబడింది.

శ్రీ వి. రామమూర్తి, యస్.యన్. రాజారావు, యస్. శ్రీనివాసులుగార్ల ప్రార్థనతో సమావేశం ప్రారంభమైంది.

పార్లమెంటుసభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు సభను ప్రారంభిస్తూ, "అచ్చుపని చాలకష్టమైంది. ఆలోచించవలసివుంటుంది. కావున మీ మనస్సులు నిర్మలంగా వుంచుకోవలసి వుంటుంది. ఉదాసీనం వహించరాదు. ట్రేడ్ యూనియన్లు వున్నాకూడా, కార్మికుల జీతాలు ఏండ్లతరబడి అట్లానే అపరిష్కృతంగావున్నవి. ఉద్రేకం, నిర్లక్ష్యభావం లేకుండా ప్రెస్ కార్మికులు మెలగాలి. ప్రెస్ యజమానులుకొన్ని తప్పులు చేయవచ్చు. ప్రతిదానికీ సమ్మెలు చేయడం మంచిదికాదు. సమ్మె చేసేముందు చాల దీర్ఘంగా ఆలోచించాలి. కార్మికుల, యజమానులమధ్య సామరస్యం ఎంతైనా అవసరం. అప్పుడే మీ సమస్యలు సులభంగా పరిష్కృతమౌతాయి." అని ప్రెస్ వర్కర్లకు సలహాయిచ్చారు.

పిమ్మట "ప్రకృతిమాత" సంపాదకులు శ్రీ వల్లభుని నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ, పూర్వం యజమానులు కార్మికులపట్ల గాఢమైన ప్రేమాదరణలు ప్రదర్శిస్తుండేవారనీ, కాని యిటీవల కార్మికులు సరిగా పనిచేయడంలేదనీ, మితిమీరిన కోర్కెలు కోరుచున్నారనీ అందువల్ల యజమానులు నష్టపడుతున్నారని చెప్తున్నారనీ, కావున యజమానులు, కార్మికులు సామరస్యం పెంపొందించుకోవాలనీ, యజమానులు కూడ కార్మికుల క్షేమాన్ని కోరాలనీ, కార్మికుని కనీస జీవితావసరాలకు సరిపోయే జీతాలివ్వాలనీ చెప్పారు. సంఘభావం అలవరచుకోవలసిందిగా కార్మికులకు పురోద్బోధించారు. కుల వివక్షత లేకుండా, ప్రెస్ కార్మికుల బిడ్డలకు, వెనకబడిన జాతులకువలెనే, విద్యావసతులు ప్రభుత్వం కల్పించాలని కోరారు.

కార్యదర్శి దస్తగిరి నివేదిక తయారుచేయలేదని చెప్పినమీదట, సంఘాధ్యక్షుడు శ్రీ పి. యతిరాజులు సంఘ కార్యకలాపాలనుగురించి నివేదించారు. డి. బుజ్జయ్య, ఆనం రామలింగారెడ్డి, బి. వెంకటరెడ్డి, కత్తుల కృష్ణయ్య, ఆదిశేషయ్య, బాబూరావు, బి. ముక్కంటి, గంగా రమణయ్యగారలు మాట్లాడారు. బి. నరసింహం సందేశములనుచదివారు.

పిమ్మట సభాధ్యక్షులు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ, ప్రెస్ వర్కర్సు యూనియన్ [illegible] నిల్చిందనీ, అదిఅభివృద్ధి గాంచాలంటే వర్కర్లందరూ ఐకమత్యంతో మెలగాలనీ పురోద్బోధించారు. యూనియన్ కార్యకలాపాల్లో గాని, ఎన్నికల విషయంలో గాని తనకేమీ జోక్యం లేదని చెప్పారు. ప్రెస్ కార్మికులకు కనీస జీతాలునిర్ణయించాలని కోరారు. ఎతిరాజులుగారు, నిస్వార్థంగా సంఘసేవ చేశారని చెప్పారు. కార్మికులు, యజమానులు సామరస్యంతో మెలగాలని కోరారు. ప్రెస్ వర్కర్సు తమలో తాము తగాదాపడకుండా, సంఘీభావంతో యూనియన్ పురోభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తిచేశారు.

తర్వాత కార్యవర్గ ఎన్నికలుజరిగాయి. పి. ఎతిరాజులు అధ్యక్షులుగాను, కత్తుల కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగాను, వంగా రామమూర్తి కోశాధికారిగాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కార్యదర్శి, ఉపకార్యదర్శుల పదవులకు పోటీజరిగింది. కార్యదర్శి పదవికి ఎ. యస్. గోవిందస్వామి, ఉప కార్యదర్శులుగా శ్రీ బి. ముక్కంటి, ఎస్. సి. శేషయ్యగారలు ఎన్నికయ్యారు.

పిమ్మట ఏ. యస్. గోవిందస్వామి రచించిన, ప్రశంసాపద్యరత్నమాలను [illegible] ప్రెస్ వర్కర్లు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారికి సమర్పించారు. యూనియన్ వారు సభ్యులకు ఉపాహారవిందు చేశారు.



మహాసభలో సంఘ గౌరవాధ్యక్షుడు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారు ఉపన్యసిస్తున్నారు. ప్రక్కన నిల్చొని వున్నవారు అధ్యక్షుడు పి. ఎతిరాజులు.

ప్రెస్ కార్మికులుగావుండి, యజమానులయిన యూనియన్ గౌరవ సభ్యులు శ్రీ కావూరు వెంకటసుబ్బయ్య, శాలాటి సింగ్ గార్లను - ప్రెస్ వర్కర్లు ఘనంగా సన్మానించారు.

పి. ఎతిరాజులుగారి వందనసమర్పణంతో, నాటి కార్యక్రమం ముగిసింది.

—మా. వి.


డర్బీ లాటరీ
టిక్కెట్లు
మీ అదృష్టమును ఆహ్వానింపుడు
మొదటి బహుమతి రు. 700000
టిక్కెట్టు 1-8 రూ. 14/- లు.
ముగింపు తేది : 4-5-1957
డ్రా : 1, 3-6-1957
రేసు : 5-6-1957
Venus Book House,
Trunk Road - Nellore





Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170. Thipparajuvari St, Nellore.